**నాంపల్లి కోర్టు వాతావరణం అంతా హడావిడిగా వుంది.**

**ఉదయం పదకొండు గంటలవుతుంది.**

అదే సమయంలో గేటు దాటి లోపలికి వచ్చింది స్పందన కెనెటిక్. బండి మీద ఆమె ఇద్దరు పిల్లలు కూడా ఉన్నారు. పార్కింగ్ ప్లేస్‌లో బండి ఆపి బాబు, పాపలని తీసుకుని బార్ రూమ్‌లోకి వచ్చింది. ఆమెను చూసిన లాయర్ సదానందం "రండి స్పందనగారూ! మీరు ఇంకా రాలేదనే చూస్తున్నాను. ఈరోజు మనం ఫైల్ చేయబోయే డాక్యుమెంట్లు ఇవి. ఒకసారి చదివి సంతకం చేయండి" అంటూ పది పేజీలు చేతిలో పెట్టాడు. ఆ పేపర్లన్నీ శ్రద్ధగా చదవడానికి పదిహేను నిమిషాలు పట్టింది స్పందనకు.

పిల్లలు కోర్టుకు రావడం అది రెండోసారి.

అంతా కొత్తగా, వింతగా ఉంది పిల్లలకి.

ఆమె సంతకం చేసిన డాక్యుమెంట్స్‌ని లాయర్ తీసుకున్నాడు.


"లంచ్‌టైమ్‌లో జడ్జి పిల్లలతో మాట్లాడతారు, వెయిట్ చేయండి" అని చెప్పి లాయర్ బయటికి వెళ్ళాడు.

ఫ్యామిలీ కోర్టు ఉన్న వరండా వైపు పిల్లలతో నడిచింది. కాస్సేపట్లో భర్త సతీష్ తన లాయర్‌తోపాటు అటుగా వచ్చాడు.

# పరివర్తన

## వై.వసంత

భార్యాభర్తలు
విడిపోవచ్చు, కానీ
శత్రువుల్లా కాదు
స్నేహితుల్లా
విడిపోవాలి... నేను
అతనితో అదే మాట
చెప్పాను... అందుకే
మాట్లాడుకుందాం...
సతీష్‌కి కూడా
చెప్తాను... రేపు
సాయంత్రం ఇంటికి
రండి...



కథ

అతడి ముఖంలో అసహనం, కళ్ళల్లో కోపం గమనించింది. కోర్టు గదిలోపలికి వెళ్ళి కాస్సేపటి తర్వాత బయటికొచ్చాడు.

దూరంగా నిలుచున్నాడు. పిల్లల వైపు చూశాడు. స్పందన వైపు చూశాడు ముఖభావంగా.

"అభి, ఇలా రా" పిలిచాడు.

పదేళ్ళ అభిషేక్ తండ్రి పిలుపు విని భయపడుతూ అమ్మ కొంగు పట్టుకుని దగ్గరగా జరిగాడు. ఆమె తన చేతులతో దగ్గరగా పొదువుకొంది.



"బేబీ, ఇలా రామ్మా" అంటూ కూతురిని పిలిచాడు.

ఎనిమిదేళ్ళశర్మిల కదలలేదు. తల్లి కొంగు పట్టుకుని అలాగే నిలుచుంది.

కూతురుని చాలాగారం చేసేవాడు.

మొన్న ఎండాకాలం సెలవుల్లో పిల్లలిద్దరూ తండ్రితోనే వారం రోజులు ఉన్నారు. పిల్లల్ని తండ్రి దగ్గరకి పంపడం స్పందనకి ఎంతమాత్రం ఇష్టం లేదు. కానీ కోర్టు ఆర్డర్ కాబట్టి తప్పలేదు.

ఇప్పుడు పిల్లలు అతని దగ్గరికి వెళ్ళాలనుకుంటే ఆపదు.

కానీ వాళ్ళే వెళ్ళడం లేదు.

సతీష్ దగ్గరికి వచ్చాడు.

"నా పిల్లల్ని కూడా నాకు కాకుండా చేస్తున్నావు కదూ" అన్నాడు.

"నేనేం చేశాను. చేసుకున్నదంతా మీరు..."

"నేను పిలిస్తే వెళ్ళొద్దని చెప్పావేమో"

"ఆ అవసరం నాకు లేదు... అయినా తండ్రి దగ్గరికి వెళ్ళమని ఒకరు చెప్పాలా, అభిమానం, ప్రేమ ఉంటే వాళ్ళంతట వాళ్ళే..."

ఆ మాట పూర్తికాకుండానే "వద్దు ఇంకేం మాట్లాడకు..." అన్నాడు.

అతని గొంతులోని కోపానికి ఆమెకి చిరాకేసింది.

"మీరే దగ్గరికివచ్చి మాట్లాడారు... నేనుకాదు, ఇక ఇక్కణ్ణించి వెళ్ళండి"

తన అసహనమంతా మాటల్లో వ్యక్తం చేసింది.

"అది కాదు స్పందన..." అని ఏదో చెప్పబోయాడు.

"ఊ... ఇంకా మీకు పేరు కూడా గుర్తుందే..." నిష్ఠూరం, వ్యంగ్యం కలగలుపుతూ అంది.

"నీలో ఇదే నాకు నచ్చంది..." అన్నాడు సతీష్ మళ్ళీ అసహనంగా.

"అవును నా మాటలు నచ్చవు... నేను నచ్చను...అందుకే కదా మనం విడిపోవాలనుకుంది. ఇంకా ఎందుకు మాట్లాడిస్తారు" అంది విసుగ్గా.

సతీష్ అవాక్కయ్యాడు. ఏదో మాట్లాడబోయి నోరు తెరవబోయాడు.

"ప్లీజ్ డోంట్ డిస్టర్బ్ మీ..." అంటూ పిల్లల్ని తీసుకుని బార్ రూమ్ వైపు కదిలింది.

ఇలా తమ ఇద్దరికి పడదనే కదా విడాకులు తీసుకోవాలనుకుంది. అయినా అతడు ఒప్పు కోకపోవడం వల్లనే రెండేళ్ళుగా డైవోర్స్ కేసు నడుస్తుంది.

సతీష్, స్పందన ఇద్దరు మంచి ఉద్యోగాల్లో ఉన్నారు. పేర్ల మొదటి అక్షరంలోనే సామ్యం. కానీ పుష్కర కాలం కాపురం వాళ్ళ మధ్య సామరస్యాన్ని కుదర్చలేకపోయింది. ఎప్పుడూ ఏవో తగాదాలు. కొడితేనే హింస అనుకుంటారు చాలామంది. కానీ మగవాడు మాటల ద్వారా, ప్రవర్తన ద్వారాపెట్టే హింస ఎంత నరకంగా ఉంటుందో స్పందన అనుభవించింది. ఇంట్లో అంతా అతనిష్టమే. అతని మాటే నెగ్గాలనుకుంటాడు. ఆమె ఇష్టాలకి, మనోభావాలకి సంబంధం లేదు. ఎవరయినా తమ ఇష్టానికి అనుగుణంగా జీవించలేకపోవడంకన్నా హింస ఏముంటుంది? తమఅభిరుచులకు అనుగుణంగా బతకలేకపోవడంకన్నా నరకం ఏముంటుంది? స్పందన అలాంటి బాధని అనుభవించింది. అతడు మారతాడేమోనను కుంది. అలా కుదరనప్పుడు అతనికి అనుగుణంగా మారడానికి ప్రయత్నించింది. రెండూ సాధ్యంకాలేదు. ఈలోగా ఆఫీసులో తన కొలీగ్ చందుతో పరిచయం. అతని స్నేహం, సాన్నిహిత్యం సాంత్వననిచ్చింది. ఒక ఫంక్షన్‌లో సతీష్‌కి అతన్ని పరిచయం చేసింది. ఇక అప్పట్నించి అతడి హింస మరింత పెరిగింది. కొట్టకుండా మనుషుల్ని చిత్రవధ చేయడం ఎలాగో సతీష్‌కి తెలుసు.

ఆమె ఏం చేసినా సతీష్‌కి నచ్చదు. ప్రతిదానికి వంకలు పెట్టడం, మాటలు అనడం మామూలే.

మనసులో ఎడతెగని ఆలోచనలు. ఏదో చేయాలనే కసి, పట్టుదల రోజు రోజుకూ ఇంతింతై వటుడింతై అన్నట్లు పెరిగిపోతున్నాయి.

జీవితంలో ముఖ్యమైన విషయాల్లో నిర్ణయం తీసుకోవడం కాస్త ముందు వెనక అవడంవల్ల భవిష్యత్తులో పరిణామాలు చాలా విపరీతంగా వుంటాయని అర్థమైంది స్పందనకు.

ఇంట్లోంచి బయటికి వచ్చి స్నేహితురాలు మానస ఇంటికి వెళ్ళింది. అక్కణ్ణించి సొంతంగా ఇల్లు అద్దెకి తీసుకుంది. చందు ఆమెకి చేయూతగా నిలిచాడు. ఆలంబన అయ్యాడు. సతీష్ గొడవ పెట్టాడు. ఆఫీసుకి వచ్చాడు. గొడవ చేశాడు. డైవోర్స్ కోసం అప్లయి చేసింది.

ఈలోగా అతడు చందు మీద అడల్టరీ కేసు పెట్టాడు. పిల్లలు తనకే చెందాలని కేసుపెట్టాడు. ఇలా ఈ కేసులు ఎంతకాలం... ఇవి తమ జీవితంలో భాగం అనుకోవాలనుకుంటాడు చందు.

ఆలోచనలతో ఉన్న ఆమెను "అమ్మా, మంచినీళ్ళు కావాలి" అని అడిగాడు అభి.

బ్యాగ్‌లోంచి వాటర్‌బాటిల్, బిస్కెట్ ప్యాకెట్స్ తీసి పిల్లలకి ఇచ్చింది.

తర్వాత ఫ్యామిలీ కోర్టు హాల్‌లోకి వెళ్ళి కూర్చుంది.

కాస్సేపటి తర్వాత జడ్జి పిలిచింది.

ఫ్యామిలీకోర్టు మహిళాజడ్జి సతీష్, స్పందనల్ని పిలిచింది. గంటసేపు కౌన్సెలింగ్ నడిచింది.

మహిళా జడ్జి ఓపిగ్గా వింది.

తర్వాత ఆమె పిల్లలిద్దరిని మాత్రమే కూర్చోబెట్టుకుని మాట్లాడింది.

జడ్జి ముందు సతీష్ వాదనలు స్పందన మనసుని మరింత గాయపరిచాయి. అతని మొండిపట్టుకి కోపం వచ్చింది.

ఏమైనా సరే డైవోర్స్ ఇవ్వొద్దంటాడు సతీష్.

ఆమె దగ్గరఉంటే పిల్లలు సరిగ్గా పెరగరు, తనకే అప్పగించాలంటాడు.

ఆమెతో కాపురం చేయడానికి మనస్ఫూర్తిగా ఒప్పుకోడానికి సిద్ధమేనా అంటే నోరు మెదపడు.

అతనితో ఒక్కక్షణం కూడా ఉండలేనని స్పందన స్పష్టంగా తేల్చిచెప్పింది.

ఆమె ప్రవర్తన మంచిది కాదని, కావాలంటే సాక్షుల్ని తీసుకువస్తానని చెప్పాడు.

ఒక కొలిక్కివచ్చింది అనుకున్న కేసు సతీష్ మొండితనంతో మళ్ళీ వాయిదా పడింది. ఇరవయ్యవ తారీఖుకు వాయిదా వేశారు.

కేసు ఇలా వాయిదా పడుతున్నందుకు బాధ, ఆందోళన, ఆవేశం ముప్పిరిగొన్నాయి.

లాయర్ సదానందంతో మాట్లాడి బయటికొచ్చి తన బండి వైపు నడిచింది పిల్లలతో.

దూరంగా సతీష్, అతనిపక్కన భాస్కర్ వున్నాడు. అతను మంచివాడే. చాలా రోజుల తర్వాత కనిపించాడు. ఆ మధ్యన బెంగుళూరులో ఉద్యోగం వస్తే వెళ్ళాడని వింది.

సతీష్‌తో మాట్లాడుతున్నఅతను స్పందనని,

ఎవరయినా తమ ఇష్టానికి అనుగుణంగా జీవించలేకపోవడం కన్నా హింస ఏముంటుంది? తమ అభిరుచులకు అనుగుణంగా బతకలేకపోవడం కన్నా నరకం ఏముంటుంది? స్పందన అలాంటి బాధని అనుభవించింది. అతడు మారతాడేమోననుకుంది. తను అతనికనుగుణంగా మారాలనుకుంది. కానీ రెండూ సాధ్యం కాలేదు. ఈలోగా ఆఫీసులో తన కొలీగ్ చందుతో పరిచయం. అతని స్నేహం, సాన్నిహిత్యం సాంత్వననిచ్చింది.

**"నీకు ఇష్టం లేకపోవడానికి కారణాలు కనిపించడం లేదు... మీ ఇద్దరి మధ్య ఇలా జరగడానికి కారణాల గురించి నేను అడగను... జీవితమన్నాక అనుకోకుండా కొన్ని జరిగిపోతుంటాయి... కానీ అలానే ఉండిపోతామా చెప్పు... ఈ కేసులు, గొడవలు... వీటన్నిటి మధ్య నువ్వు ఎక్కువ హింస పడుతున్నావు సతీష్. నేను నిజం చెబితే నీకు బాధగా తోచవచ్చు... మీ ఇద్దరిలో స్పందన హాయిగా ఉంది. కానీ నువ్వు దిగులుగా ఉన్నావు."**

పిల్లల్ని చూసి దగ్గరికొచ్చాడు.

"బావున్నారా"అంటూ పలకరించాడు. పిల్లల్ని దగ్గరికి తీసుకున్నాడు.

"ఆ:... మీరు ఎలా ఉన్నారు... బెంగుళూరులోనే ఉంటున్నారా?"

"లేదు. నెల కిందటే ఇక్కడికి వచ్చాను. ఇప్పుడు ఇక్కడే జాబ్... సతీష్‌ని మొన్నటివారమే కలిసాను... ఇలా జరుగుతుందనుకోలేదు... మీరిద్దరిలా..." అంటూ అర్ధోక్తిలో ఆగిపోయాడు.

"ఇలా కనిపిస్తామనుకోలేదా?" అంది.

"అది కాదు... ఇంత గొడవ పడటం... సతీష్‌కి టెంపర్‌మెంట్ ఎక్కువే... నాకు తెలుసు... కానీ, ఇంతదాకా వస్తారనుకోలేదు..."

"మీరేం చెప్పాలనుకుంటున్నారో నాకు అర్థం కావడం లేదు"

"..."

"మా ఇద్దరి మధ్య సయోధ్య కుదర్చడానికి వచ్చారా?"

"సారీ... నా ఉద్దేశం అది కాదు..."

"మరి...!"

"కలిసి ఉండలేనప్పుడు విడిపోవాలనుకోవడం మామూలే. కానీ..."

"ఊ... కానీ"

"మామూలుగా మాట్లాడుకుని, శాంతంగా విడిపోతే మంచిదికదా..."

"నేను అనుకునేదీ అదే... ఆ విషయం మీరు మీ ఫ్రెండ్‌కి చెప్పండి"

ఈ మాట అంటూ దూరంగా ఉన్న సతీష్ వైపు చూసింది. మనిషి వడలిపోయాడు. కళ్ళ కింద నల్లటి వలయాలు. తాము కలిసి వున్న రోజుల్లో బాగానే ఉండేవాడు. కానీ ఇప్పుడు చిక్కిపోయాడు. "అయ్యో పాపం" అనుకుంది ఒక్క క్షణం. అతడి ప్రవర్తన వల్ల అతనంటే విపరీతమైన కోపం వున్నమాట నిజమే. అయినా అతన్ని కొన్ని క్షణాలు పరిశీలనగా చూశాక ఆ మాట అనుకో కుండా ఉండలేకపోయింది.

ఆమెని గమనించిన రమేష్ "మీకు సతీష్ అంటే ఇంకా ఏ మూలనో కన్‌సర్న్ ఉందనిపిస్తోంది" అన్నాడు.

"లేదు రమేష్‌గారు, ఆయన్ని ఇలా చూస్తుంటే పిటీగా ఉంది. కోపంగానూ ఉంది"

"ఏమీ అనుకోకపోతే మీరు ఒకసారి రేపు మా ఇంటికి రండి..."

"ఎందుకు? రాజీ కుదర్చాలనుకుంటున్నారా?"

"మళ్ళీ అదే మాటా... భార్యాభర్తలు విడిపోవచ్చు, కానీ శత్రువుల్లా కాదు స్నేహితుల్లా విడిపోవాలి... నేను అతనితో అదే మాట చెప్పాను... అందుకే మాట్లాడుకుందాం... సతీష్‌కి కూడా చెప్తాను... రేపు సాయంత్రం ఇంటికి రండి... అతను వెయిట్ చేస్తున్నాడు... వెళ్తాను" అని బయలు దేరాడు.

ఆమె సరేనన్నట్టుగా తల ఊపింది. పిల్లలతో బండివైపు నడిచింది.

** ** **

మర్నాడు సాయంత్రం వెస్ట్‌మారేడ్‌పల్లిలో ఉన్న రమేష్ ఇంటికి వెళ్ళింది. అతను, సతీష్ డ్రాయింగ్‌రూమ్‌లో ఎదురెదురుగా కూర్చుని మాట్లాడుకుంటున్నారు.

స్పందనని చూసి ఎదురువచ్చి ఆహ్వానించాడు. రమేష్ భార్య లోపల్నించి వచ్చి పలకరించింది. తర్వాత ముగ్గురికి కాఫీలు ఇచ్చింది.

కాస్సేపు ముగ్గురి మధ్య నిశ్శబ్దం.

రమేష్ మాట్లాడటం మొదలెట్టాడు.

"మీరిద్దరూ... మాకు ఫ్యామిలీ ఫ్రెండ్స్. నాకు బెంగుళూరులో ఉన్నప్పుడే ఫ్రెండ్స్ మీ గురించి చెప్పారు... మీరు దగ్గరగా ఉన్నా, లేకున్నా ఫ్రెండ్స్‌గానే చూస్తాను... కానీ పదేళ్ళకి పైగా కాపురం చేసిన ఇద్దరి మధ్య ఇంతగా కోపతాపాలు పెరగాలా... ఎందుకిలా... మనసు విప్పి మాట్లాడుకోలేమా?... అందుకే పిలిచాను..."

"నాకు మాట్లాడటానికి అభ్యంతరం లేదు. కానీ నా మాటే తనకి గిట్టనప్పుడు నేనేం మాట్లాడగలను..." అంది స్పందన.

"నువ్వు చేసిన పనికి నీతో ఇంకా మాటలా... రమేష్ పిలిచాడు కాబట్టి ఇక్కడికి వచ్చి కూర్చున్నానుగానీ..." సతీష్ మాటల్లో మునుపటిలానే కోపం.

"ప్లీజ్, సతీష్... బి కూల్..."

"ఇదే ఇదే కోపం...ఏం మాట్లాడినా కోపం... ఏం చేసినా కోపం..." అంది వీలయినంత నెమ్మదిగా స్పందన.

"..."

"అసలు ఇప్పుడు మీరు ఎందుకు పిలిచారో నాకు అర్థం కావడం లేదు... కానీ తనని ఒక మాట అడగదలచుకున్నాను" అంది సతీష్‌ని ఉద్దేశించి.

ఆమె ఏం అడగాలనుకుందో ననుకున్నారు ఇద్దరు.

కొన్ని క్షణాలాగింది. తర్వాత నోరు విప్పింది.

"ఇంకా నా నుంచి ఏం కావాలి? అసలు మీకు జీవితంలో ఏం కావాలి?"

"అంటే?" ప్రశ్నార్థకంగా చూశాడు సతీష్.

"అదే మీకు తెలియదు... నా మీద కేసులు పెట్టడం, ఫిర్యాదులు చేయడం ఒక్కటే తెలుసు..."

"..."


"నాకు మీతో పడదు. విడాకులు కావాలన్నాను. ఒప్పుకోడానికి ఏమిటి అభ్యంతరం? రెండేళ్ళుగా కేసు నడుస్తున్నా ఈ మాట ఇప్పుడే అడుగుతున్నాను... చెప్పండి... ఎందుకు ఒప్పుకోరు"

"నాకు ఇష్టం లేదు అంతే!"

"పోనీ నేను మళ్ళీ రావాలనుందా. నాతో కాపురం చేయాలని ఉందా మీకు" ఆమె అలా సూటిగా ప్రశ్నించడంతో అవాక్కయ్యాడు సతీష్.

"ఛ... నీతోనా... ఇంత జరిగాక..."





"మరి... ఏం కావాలి? నా మీద కేసులు పెడుతున్నారు, ఆఫీసులో పైవాళ్ళకు ఫిర్యాదులు చేస్తున్నారు? పిల్లల స్కూలుకెళ్ళి వాళ్ళని డిస్టర్బ్ చేస్తున్నారు... ఇదంతా దేని కోసం? ఎవరికోసం? ఏం కావాలని?"

ఆమె అంత సూటిగా, లాజికల్‌గా మాట్లాడగలదని రమేష్ కూడా ఊహించలేదు.

"మీకు ఏం కావాలో మీకే తెలియదు... అందుకే మీరంటే నాకు పిటీగా ఉంది"

ఆ మాటలకి చురుగ్గా చూశాడు సతీష్ ఆమె వైపు.

"అవును... కోపం వస్తుందా? వస్తుంది... మీకు ఎందుకు రాదు... మీ కోపమే ఇంతదాకా తీసుకొచ్చింది... అయినా మీకు ఏం కావాలో మీకు తెలియదు. నాకు చెప్పక్కర్లేదు. మీ ఫ్రెండ్‌కి చెప్పండి. మీ మనసుకి చెప్పుకోండి..."

"..."

"చెప్పలేరు... ఎందుకంటే సమాధానం మీకు కూడా తెలియదు. మీకు కేవలం కక్షసాధించాలనే ఉంది. నామీద పగ సాధిస్తున్నానని సంతృప్తిపడుతున్నారు. నన్ను ఇబ్బందిపెడుతున్నాననుకుంటున్నారు."

సతీష్ ఆమెని చూస్తున్నాడే గానీ ఏం మాట్లాడలేదు.

కొన్ని క్షణాలాగి... "మీరు హింస పెడుతున్నట్టుగా ఫీలవుతున్నారు గానీ, నేనేమీ పట్టించుకోవడం లేదు. మీతో ఉండటమే పెద్ద హింస. అది లేనప్పుడు నాకు ఏదీ హింసగా వుండదు. ఈ కేసులు, కోర్టు వాయిదాలకు అటెండ్‌కావటం నా జీవితంలో భాగమయ్యాయి... అయినా సంతృప్తిగా ఉన్నాను. నాఇష్టాలకి అనుగుణంగా బతుకుతున్నాను."

"అవునవును... అన్నీ అమర్చిపెట్టేవాడొకడు ఉన్నాడు కదా..." వెక్కిరింపుగా, వ్యంగ్యంగా అన్నాడు సతీష్.

"అదే వద్దు...నా ఉద్యోగం నేను చేసుకుంటున్నా... నా పిల్లల్ని నేను చూసుకుంటున్నా... అవన్నీ మీకు తెలుసు... అయినా ఇంకా అలాగే మాట్లాడుతున్నారు..."

"నేను అంటున్నది అబద్ధమా... కోర్టులో అబద్ధం చెప్పొచ్చు... నువ్వతనితో ఉండటం లేదా?" నిలదీస్తున్నట్టుగా అడిగాడు సతీష్.

"నిజమే... కానీ డబ్బు కోసమో, మరి దేనికోసమో కాదు. అతను ఇచ్చే సాంత్వన, ఆలంబన నాకు పెద్ద ఓదార్పు... జీవితం పట్ల ఆశని పెంచాయి. హాయిగా ఉండటం ఎలానో నేర్పాయి...అందుకే మీరు పెట్టే చికాకులేవీ నన్ను ఇబ్బంది పెట్టడం లేదు"

స్పందన మాటల్లోని ఆత్మవిశ్వాసం రమేష్‌ని విస్మయపరిచింది. ఇదే సతీష్ పెట్టే చికాకులు భరించే మనోస్థైర్యాన్ని ఆమెకు ఇచ్చిందనిపించింది.

సతీష్ మాటల్లోనే అతడు ఆమెని రకరకాల కేసులు పెట్టి ఎలా ఇబ్బంది పెట్టింది తెలుసుకున్నాడు రమేష్.

ఇదంతా మూడేళ్ళుగా నడుస్తోంది.

కానీ స్పందనని చూసిన మొదటి క్షణమే ఆమె హాయిగా ఉందని గ్రహించాడు.

కానీ సతీష్ ఏం సాధించాడు. కక్షతో ఉండిపోయాడు.

పగతో రగిలిపోయాడు.

ఆమెని ఏదో హింసిస్తున్నానుకున్నాడేకానీ అతను ఎంత నరకం అనుభవిస్తున్నాడో గ్రహించుకోలేకపోయాడు.

అంతకుముందు రోజు కోర్టులో స్పందనతో మాట్లాడి వెళుతున్నప్పుడు తనకు కలిగిన ఆలోచనలు సతీష్‌తో చెప్పాడు.

ఇప్పుడు స్వయంగా ఆమే చెబుతుంటే సతీష్‌కి అంతా విస్మయంగా ఉంది. కోపంగానూ ఉంది. తన కోపం, ద్వేషం, ప్రతీకారం ఆమెని ఏమీ చేయలేకపోయానన్న బాధా అతనిలో ఉండిపోయాయి. ఇవన్నీ కలగలసిన ఒక ఉద్వేగస్థితిలో ఏం మాట్లాడలేకపోయాడు.

వాతావరణాన్ని కుదుటపరచాలని మామూలుగా మాట్లాడటానికి ప్రయత్నించాడు రమేష్.

పిల్లల గురించి, వాళ్ళ చదువుల గురించి అడిగాడు.

తర్వాత "మీరు పిల్లల్ని తనకు కాకుండా చేస్తున్నారని సతీష్ బాధపడుతున్నాడు. కోర్టులో పిల్లల్ని పిలిచినా దగ్గరకురాలేదట" అన్నాడు.

"పిల్లల్ని ఈయనకు కాకుండా చేయాలని నాకేం లేదు. మీరన్నట్టు మొదట్లో పిల్లలు ఈయనతో మాట్లాడటం నాకు ఇష్టం ఉండకపోయేది. కానీ పిల్లలు వాళ్ళ ఇష్టాలకు తగ్గట్టు పెరగాలని చందు చెప్పాడు. అందుకే వాళ్ళకు తండ్రి గురించి నేనేం చెప్పడం లేదు... అయినా పిల్లలకు మనసులో తండ్రి అంటే అభిమానం, ప్రేమ వుంటే చూసిన వెంటనే దగ్గరకు వెళ్ళేవారు కదా!" వీలయినంత నింపాదిగా చెప్పింది.

"మీకు విడాకులు మంజూరయి, పిల్లల్ని మీకు అప్పగించినా తండ్రికి అప్పుడప్పుడు కలుసుకునేవిధంగా కోర్టు జడ్జిమెంట్ ఉంటుందనుకుంటాను"

"నిజమే... మా లాయర్ కూడా అదే చెప్పారు. తను అసలు పిల్లల్ని కలుసుకోకూడదని అనడం లేదు. అది పిల్లల ఇష్టం, తనిష్టం"

"ఏం సతీష్... ఇప్పుడు ఓకేనా? పిల్లల విషయంలో ఇక నీకు బెంగ లేదు కదా!"

"ఓకే" అన్నట్టుగా చూశాడతను.

స్పందన అతని వైపు చూసింది. పెరిగిన గడ్డం- మూడు, నాలుగు రోజులుగా షేవింగ్ చేసుకున్నట్టుగా లేదు. షర్ట్ కాలర్ దగ్గర నల్లటి మరక. రెండు రోజులుగా అదే షర్ట్ వేసుకుంటున్నట్టుగా ఉంది.

మరోసారి జాలి అనిపించింది. ఇద్దరూ కలిసి ఉండే రోజుల్లో తను బాధపడినా, హింసపడినా అతని బట్టలు ఇస్త్రీ చేసి పెట్టేది. పొద్దుటి పూట షేవింగ్‌కు, స్నానానికి వేడినీళ్ళు పెట్టి ఇచ్చేది. తను ఎంత ప్రేమగా చూసుకుంది గుర్తొచ్చింది. అప్పట్లో అతని ముఖంలో ఉన్న కళ ఇప్పుడులేదు. కోర్టులో ఎప్పుడయినా చూసినా ఆ ముఖంలో ద్వేషమే కనిపించింది. ఏదో పగ సాధిస్తున్నవాడిలా ఉండేవాడు.

కోర్టులో ఎప్పుడూ మాట్లాడింది లేదు. జడ్జి ముందు కూడా అంతే కోపంగా మాట్లాడాడు. అవమానకరంగా మాట్లాడాడు. జడ్జి కోపంగా మందలిస్తే తప్ప నెమ్మదించని సందర్భాలు ఆమెకు గుర్తొచ్చాయి.

"ఇప్పుడు ఇంతకీ ఏమిటి?" అనుకుంది. అవే మాటలు తనకు తెలియకనే పైకి అంది.

"ఏం ఉంటుంది... నీకు, నాకు మధ్యన ఏం మిగిలిందని" సతీష్ మాటల్లో నిస్పృహ, నిష్ఠూరం.

"సంతోషం... అదయినా గుర్తించారు" అంది. ఆమె పెదాల చాటున సన్నటి నవ్వు.

"మీ మధ్యన ఇలాంటి పరిస్థితి వస్తుందని నేనెప్పుడూ అనుకోలేదు... మనం కలిసి టూర్లకి వెళ్ళిన సందర్భాలు గుర్తొస్తున్నాయి నాకు" సాలోచనగా అన్నాడు రమేష్.

సతీష్, స్పందన ఏం మాట్లాడలేదు.

"కోర్టుల్లో కేసులు అంత త్వరగా తేలవు... మనమే తేల్చుకోవాలి" అన్నాడు అతనే మళ్ళీ. "ఆ మాట మీ ఫ్రెండ్‌కి చెప్పండి... కేసు డ్రాగన్ కావడానికి తనే కారణం...అయినా ఇలా ఎంతకాలం చేస్తారో తనిష్టం. ఎందుకంటే ఏంకావాలో తనే తేల్చుకోవాలి" అంది. (మిగతా 21వ పేజీలో)

**"పిల్లల్ని ఈయనకు కాకుండా చేయాలని నాకేం లేదు. మీరన్నట్టు మొదట్లో పిల్లలు ఈయనతో మాట్లాడటం నాకు ఇష్టం ఉండకపోయేది. కానీ పిల్లలు వాళ్ళ ఇష్టాలకు తగ్గట్టు పెరగాలని చందు చెప్పాడు. అందుకే వాళ్ళకు తండ్రి గురించి నేనేం చెప్పడం లేదు... అయినా పిల్లలకు మనసులో తండ్రి అంటే అభిమానం, ప్రేమ వుంటే చూసిన వెంటనే దగ్గరకు వెళ్ళేవారు కదా!"**

నని నిపుణులు వెల్లడించారు. అలాంటి సమాచారాన్ని మనం చక్కగా మన టి.వి. తెరపై వీక్షించవచ్చు. ఇలాంటి సాంకేతికత ప్రజలకు అందుబాటులోకి వస్తే ఇక ప్రజలకు ఆరోగ్య సమీక్షలు తేలికవుతాయి.

* చిగుళ్ల రోగ కారకాలతో పోరాడే మేలైన బ్యాక్టీరియాతో కూడిన 'మౌత్‌వాష్' ఒకటి అందుబాటులోకి వస్తోంది. ఫ్లోరిడాకు చెందిన బయోటెక్ కంపెనీ ఆరజెనిక్స్ వచ్చే సంవత్సరంలో యూరప్‌లో ఈ రకమైన 'గుడ్' బ్యాక్టీరియా పౌడర్‌తో కూడిన మౌత్ వాష్‌ను ప్రవేశపెట్టడానికి ప్రణాళికలు చేస్తున్నట్టు సమా చారం.

* ఇక ఎటువంటి నొప్పికీ అవకాశం లేకుండా ఔషధాలను మన రక్తంలోకి ఎక్కించేసే 'సిరంజీలు' వస్తున్నాయి. మరో బయోటెక్ కంపెనీ అరాడిమ్ 'సూదిలేని ఇంజక్షన్'ను అభివృద్ధిపరచింది. ఈ చిన్న పరికరం నైట్రోజన్ ఒత్తిడితో కొద్దిపాటి పేలుడును చర్మంపై సృష్టించడం ద్వారా సూక్ష్మరంధ్రం చేసి అవసరమైన డోస్‌లో ఔషధాన్ని రక్తంలోకి జారవిడుస్తుంది.

* మన చర్మం లోపల ప్రవేశపెట్టే ఒక చిన్న పరికరం (ఇంప్లాంట్) సెన్సార్ల సహాయంతో రక్తంలోని చక్కెరను ప్రతి నిముషానికీ కొలుస్తుంది. దీని వల్ల చక్కెర వ్యాధిగ్రస్థులకు నిరంతర సూదిపోట్లు తప్పవచ్చు.

* ఒక చుక్క లాలాజలాన్ని ఒక ప్రత్యేకమైన మైక్రోచిప్‌పై ఉంచితే చాలు, దానికి అనుసంధానమైన కంప్యూటర్ పరిజ్ఞానం పదిరకాల వ్యాధులను నిర్ధారిస్తుందని శాస్త్రవేత్తలు భరోసా ఇస్తున్నారు. వాటిలో ఓరల్ క్యాన్సర్, అల్జీమర్స్, ఫ్లూ వంటి వ్యాధులు ఉన్నాయి. యుసిఎల్‌ఎ డెంటల్ రీసర్చి ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ డేవిడ్ వాంగ్ ఈ విధమైన 'లాలాజల పరీక్షా విధానాన్ని' అభి వృద్ధి పరిచింది.

* సంప్రదాయ బ్యాండేజ్‌లకు భిన్నంగా ఒక కొత్తరకం బ్యాండే జ్‌ని మరో ఇంజనీర్ అభివృద్ధి పరిచారు. ఉపయోగించిన కొంత సమయం తర్వాత ఈ బ్యాండేజీని తొలగించవలసిన అవసరం ఉండదు. విర్జీనియా కామన్‌వెల్త్ యూనివర్సిటీకి చెందిన బయో మెడికల్ ఇంజనీర్ గారీ బోలిన్ ఇలాంటి బ్యాండేజ్‌ను తయారు చేశారు. నానోస్కేల్ ఫైబర్లతో రూపొందే ఈ బ్యాండేజ్ ఎటువంటి నష్టం కలిగించకుండా కరిగిపోతుంది. ఈ ఫైబర్లలో దేహా నికి మేలు చేసే ఫిబ్రోనెజెన్ అనే పోషక పదార్థం ఉంటుంది.

* ప్రిస్కిప్షన్‌లో సూచించిన మందులనే మనకు అందించే 'రొబో ఫార్మసిస్ట్' రానుందని శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు. దీనివల్ల తప్పుడు బాటిల్స్‌ను మనం పొరపాటున తీసుకుని ఔష ధాన్ని తాగేసే ప్రమాదం తప్పుతుంది. సీసా ఔషధం ఖాళీ అయితే రొబోనే వెంటనే కొత్తదానికోసం ఆర్డర్ చేస్తుంది.

మారే కాలంతోపాటు మానవుని శరీర ఇంజనీరింగ్‌లోని రహస్యాలను కనిపెట్టగల వైద్య నైపుణ్యం కూడా అవసరమ వుతోంది. ఈ నేపథ్యంలో వివిధ రంగాల పరిశోధకుల కృషి ఎప్పటికప్పుడు సరికొత్త స్ఫూర్తిని ఇస్తూనే ఉంటుంది. ఏమైనా ఇప్పుడు 'వచ్చు కాలం మేలు నేటి కాలము కంటెన్' అనుకోవడంలో తప్పు లేదేమో.

●



(13వ పేజీ తరువాయి)

# పరివర్తన

ఆమెమాటలు స్పష్టంగా ఉన్నాయి. తనకు ఏంకావాలో, తన జీవితం ఎలా ఉండాలో ఆమెకి స్పష్టంగా తెలుసు. ఆమె తనని విడిచి వెళ్ళిపోయిందన్న కోపంతో, బాధతో ఏంచేస్తున్నాడో తనకే తెలియని ఒక ఉన్మాదస్థితికి సతీష్ లోనయ్యాడేమోననిపించింది రమేష్‌కి.

కానీ ఆమాటలే స్పష్టంగా అతనితో చెబితే బాగుండదనిపించింది.

కాస్సేపటి తర్వాత స్పందన వెళ్ళడానికి సిద్ధమైంది.

"ఇంట్లో పిల్లలు ఎదురు చూస్తుంటారు... నేను వెళతాను" అంటూ లేచింది.

సతీష్ వైపు ఒకసారి చూసి, లోపలికి వెళ్ళి రమేష్ భార్యతో మాట్లాడి బయలుదేరింది.

బయట ఆమె బండి కదిలిన శబ్దం ఇద్దరూ విన్నారు.

కాస్సేపాగాక "ఈ రెండు మూడేళ్ళలో మళ్ళీ పెళ్ళి చేసుకోవాలనే ఆలోచన నీకు రాలేదా?" అడిగాడు రమేష్.

"నేనేం అనుకోలేదు.కానీ అమ్మ అదే పోరు పెడుతుంది. పెద్దన్నయ్య కూడా అదే మాట అంటున్నాడు... తను ఒక సంబంధం కూడా తీసుకొచ్చాడు... కానీ నాకే ఇష్టం లేదు..."

సతీష్ మాటల్లో బాధ, నిర్లిప్తత ధ్వనించాయి.

"నీకు ఇష్టం లేకపోవడానికి కారణాలు కనిపించడం లేదు...మీ ఇద్దరి మధ్య ఇలా జరగడానికి కారణాల గురించి నేను అడగను... జీవితమన్నాక అనుకోకుండా కొన్ని జరిగిపోతుంటాయి...కానీ అలానే ఉండిపోతామా చెప్పు...ఈ కేసులు,గొడవలు...వీటన్నిటి మధ్య నువ్వు ఎక్కువ హింస పడుతున్నావు సతీష్. నేను నిజం చెబితే నీకు బాధగా తోచవచ్చు... మీ ఇద్దరిలో స్పందన హాయిగా ఉంది.నువ్వు దిగులుగా ఉన్నావు... నువ్వు బాధపడటం అర్థం చేసుకుంటాను. బాధ ఉంటుంది. ఉండదనను. కానీ ఈ బాధలో తననేదో చేయాలనుకున్నావు. కానీ ఏంచేయలేని స్థితి...ఇలా వారాలు, నెలలు, సంవత్సరాలు గడిచిపోతుంటాయి. కానీ ఈ క్రమంలో నువ్వు ఏం కోల్పోతున్నావో ఆలోచించడం లేదు..."

మిత్రుడి వైపు విస్తుపోతూ చూశాడు సతీష్.

"నేను ఉచిత సలహాలిస్తున్నాను అనుకోకు... నీ జీవితం నీదే... ఈ కేసుల్ని వదిలించుకో... పెళ్ళి చేసుకొని, ఫ్రెష్‌గా జీవితాన్ని ప్రారంభించు..."

"మాటలు చెప్పడం సులువు... కానీ ఆమెకి ఏం తక్కువ చేశానని ఇలా చేసింది... నాకు ఎంత అవమానకరంగా ఉండిందో ఆలోచించావా"

"నీ బాధ అర్థం కాలేదనుకోకు... గతాన్ని తీసుకురాగలమా... కోపాలు పెంచుకొని ఏం చేయగలవు చెప్పు... తన తప్పులు వెదుకుతూ మనం ఇప్పుడు ఎంత మాట్లాడుకున్నా చేయగలిగేదేముంది... తన తప్పులు ఉండొచ్చు... కాదనట్లేదు... కానీ ఇప్పుడు నీకు నీ ముందు ఉన్న జీవితం కన్నా ఏదీ ముఖ్యం కాదు... "

"..."

"ఆలోచించు... మొన్న మీ ఇంటికి ఫోను చేసినప్పుడు మీ అమ్మ ఎంతో బాధపడింది... నువ్వు మళ్ళీ జీవితంలో సెటిల్ అయి, హాయిగా ఉంటే చూడాలనుంది ఆమెకు... నీకు నిండా నలభై ఏళ్ళు లేవు... ఇంకా ఎంతో జీవితం ఉంది. ఈ కేసుల్ని సాగదీస్తూ ఇలా ఎందుకు ఉండిపోవాలి. నువ్వు డైవోర్స్‌కి ఒప్పుకుంటే ఈ సమస్యలన్నీ తీరిపోతాయి. ఇక పిల్లల విషయానికి వస్తే వాళ్ళని చూడాలనుకున్నప్పుడు నీ దగ్గరకు పిలిపించుకో. అంతేకానీ జీవితాన్ని వృధా చేసుకుంటూ ఎందుకిలా ఉండిపోవాలి"

"..."

"మన కోసం మనం జీవించాలి... చేదు అనుభవాలు మరిచిపోవాలి... అందుకే మునుపటిలా నువ్వు ఉత్సాహంగా ఉండాలి... ఇప్పుడే వెంటనే నిర్ణయం తీసుకోమని చెప్పడం లేదు... ఆలోచించుకో... ఈ మూడేళ్ళలో నువ్వు ఏం సాధించావో, ఏం కోల్పోయావో ఆలోచించుకుంటే నీకే తెలుస్తుంది... నిజానికి ఎవరూ చెప్పక్కర్లేదు... బి కాన్షియస్ యువర్‌సెల్ఫ్... అది గుర్తు చేయడం కోసమే ఒక ఫ్రెండ్‌గా నేనింత చెబుతున్నా"

రమేష్ మాటలు స్పష్టంగా ఉన్నాయి.

అవును, ఈమూడేళ్ళలో తను ఏంసాధించానని అనుకోకుండా ఉండలేకపోయాడు సతీష్.

కాస్సేపటి మౌనం తర్వాత బయల్దేరడానికి సిద్ధమై లేచాడు.

భోంచేసి వెళ్ళమని అన్నాడు రమేష్. ఇంట్లో అమ్మ ఎదురు చూస్తుంటుందని చెప్పి లేచాడు. అనేకానేక ఆలోచనలు, స్పందన మీద కోపం, ఆమె మాటల్లోని ఆత్మవిశ్వాసం, ఆమెని ఇబ్బంది పెట్టడానికి తను చేసిన పనులు. రమేష్ తన మేలుకోరి చెప్పిన మాటలు.. అమ్మ ఆరాటం...అన్నీ గుర్తొచ్చాయి... తను ఇలా ఉంటూ, ఆలోచిస్తూ ఏం కోల్పోతున్నాడో అర్థమయినట్టుగా వుంది... ఎల్లుండి లాయర్‌ని కలిసినప్పుడు డైవర్స్‌కి కాన్సెంట్ ఇస్తూ ఫైల్ దాఖలు చేయమని చెప్పాలనిపించింది.

ఇంటికి చేరుకున్నాక తల్లి భోజనం వడ్డిస్తూ- "మీ బాబాయి ఫోను చేశాడు తణుకులో ఓ సంబంధముందని, నువ్వు సరేనంటే పౌర్ణమి తర్వాత వెళ్ళి చూద్దామంటున్నాడు"అంది.

"నీ ఇష్టం అమ్మా..." అన్నాడు అప్రయత్నంగా.

●